# మెగా అభిమానుల మెగా రక్తదాన శిబిరం

**రాజమహేంద్రవరం పెన్ పవర్ మార్చ్ 22:** మెగా పవర్ స్టార్ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం స్థానిక ధన్వంతరి బ్లడ్ బ్యాంకులో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజమహేంద్రవరం జనసేన పార్టీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ పాల్గొని రక్తదాతలను అభినందించారు. ఈ శిబిరంలో 42 మంది మెగా అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వానపల్లి ఆంజనేయులు, దొడ్డి జానీ, వర్రే రాజేష్ నాయుడు, విజ్జన శివ, సికోటి శివాజీ, శ్రీనివాస్ లక్కీ, లక్ష్మణ్ లక్కీ, వి. రవితేజ, చైతన్య, వెంకటేష్, విజయ్ నాయుడు, పవన్ కుమార్ యాదవ్, గబ్బర్ సురేష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.






## రేపే ఉపాధి హామీ పనులు సామాజిక తనిఖీ

## మండల ప్రజా వేదిక ఎంపీడీవో గోవిందు వెల్లడి



**గోకవరం పెన్ పవర్ మార్చి 22:--**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గోకవరం మడలంలో 2024 ఏప్రిల్ ఒకటో తేదీ నుండి 2025 మార్చి 31 వరకు ఉపాధి హామి పథకం మరియు ఉపాధి హామి నిధులతో అనుబంధ శాఖలు చేపట్టిన పనులకు 18 వ విడత గా 2026 ఫిబ్రవరి 13 నుండి 2026 మార్చి 14 వరకు గోకవరం గ్రామంలోని 14 పంచాయతీలలో నిర్వహించిన సామాజిక తనిఖీ పై నివేదికను సమర్పించుటకు మండల స్థాయి ప్రజా వేదిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద రేపు అనగా మంగళవారం 2026 మార్చి 24న సామాజిక తనిఖీ ప్రజావేదిక ఏర్పాటు చేయడమైనదని గోకవరం ఎంపీడీవో ఎం గోవిందు ఒక ప్రకటనలో తెలిపుతూ సామాజిక తనిఖీ ప్రజావేదిక కు గోకవరం మండలం ప్రజా ప్రతినిధులు ఎన్.ఆర్.ఇ.జి.యస్ అనుబంధ శాఖల సంబదిత మండల స్థాయి అధికారులు, అందరు పంచాయతి కార్యదర్శులు ఉపాధి హామీ వేతన దారులు, మెట్ లు, ఇజియస్ సిబ్బంది తప్పనిసరిగా హాజరు అవ్వాలని ఎంపీడీవో గోవిందు ఒక ప్రకటనలో కోరారు.

# జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లో పల్లెనిద్ర



**రాజమహేంద్రవరం పెన్ పవర్, మార్చ్ 22:**తూర్పుగోదావరి జిల్లా డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు నేర నివారణాత్మక పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో "పల్లెనిద్ర(గ్రామ, వార్డు) చేశారు. జిల్లాలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. పోలీసుప్రజల మధ్య నమ్మకం, సహకారం పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే నేరరహిత సమాజం సాధ్యమవుతుంది. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు "పల్లెనిద్ర(గ్రామ, వార్డు)" చేసి ప్రజలతో మమేకమై వారి సమస్యలను, అక్కడి పరిస్థితులను గురించి తెలుసుకొని, నేరాల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామీణ, వార్డు ప్రాంత ప్రజల భద్రత, అవగాహన, పోలీసుప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు . గ్రామాలు, వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొని రావాలని, ఆ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు , నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.

జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పూనుకుంటున్నటు వంటి వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటు న్నామని, దీనిలో భాగంగా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా పోలీసు అధికారులు మహిళా భద్రతా విధానాలు, సెల్ఫ్ డిఫెండింగ్ టెక్నిక్స్, సైబర్ నేరాలు, లోన్ యాప్‌లు, ట్రాఫిక్ నియమాలు, సోషల్ మీడియా మోసాలు, యాంటీ డ్రగ్స్, బాల్య వివాహాలు మరియు శక్తి యాప్‌ల డౌన్‌లోడ్‌ల గురించి అవగాహన కలిగించారు. అదేవిధంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ, ఆధారాల సేకరణలో కలిగే ప్రయోజనాలను వివరించారు. గత రాత్రి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 27 వార్డ్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపురం నందు, కడియం పోలీస్ స్టేషన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీ, మండపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడిద గ్రామం, రాయవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కూరాకులపల్లి, కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వాడపల్లి గ్రామం, గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని దొండపూడి గ్రామం నందు పల్లెనిద్ర(గ్రామ, వార్డు) కార్యక్రమం నిర్వహించారు.

## కోరుకొండ మండలనికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ..

- జిల్లా అధ్యక్షులు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..

**పెన్ పవర్ మార్చి 22:-** కోరుకొండ మండలనికి గ్రామానికి చెందిన పలువురికి ఆదివారం ఉదయం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బొడ్డు వెంకటరమణ చౌదరి పంపిణీ చేశారు. కనుపూరు గ్రామానికి చెందిన మట్టా వెంకటలక్ష్మి 250000 రూపాయలు చెక్కును
దొరపూడి సుబ్బలక్ష్మి 101374 రూపాయల చెక్కును దోసకాయలపల్లి గ్రామానికి చెందిన సుధిన రాధకుమారి 119048 రూపాయల చెక్కును బొల్లెద్దు పాలెం గ్రామానికి చెందిన దొరా రత్నం 12000 రూపాయల చెక్కును నిడిగట్ల గ్రామానికి చెందిన కొయ్య ప్రవీణ్ 44127 రూపాయల చెక్కును గుదరపు బురయ్య 20000 రూపాయల చెక్కును
కోరుకొండ గ్రామానికి చెందిన కొనాల లావణ్య 37712
బుచ్చింపేట గ్రామానికి చెందిన బత్తుల మంగతాయారు 37712 రూపాయల
మంజూరైన సీఎంరాఫ్ చెక్కులను బొడ్డు వెంకటరమణ చౌదరి చేతుల మీదుగా పంపిణీ చేశారు.



## రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**150 మందికి వైద్య సేవలు**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 22 :** గిరిజన ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలను చేరవేసే లక్ష్యంతో రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల, రాజమండ్రి ఆధ్వర్యంలో ఆదివారం సిరిగిందలపాడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు.ఈ శిబిరంలో డాక్టర్ దాసరి ఉమా మహేష్, డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు, డాక్టర్ శ్రీనివాస్ రాయుడు, డాక్టర్ రాజేష్ ఖన్నా పాల్గొని రోగులకు వైద్యం అందించారు. ఇందులో భాగంగా 45 మందికి రక్త పరీక్షలు, 8 మందికి థైరాయిడ్ పరీక్షలు, 3 మందికి ఈసీజీ పరీక్షలు, 5 మందికి ఎక్స్-రేలు, 9 మందికి ఫిజియోథెరపీ సేవలు అందించారు.అలాగే శిబిరానికి హాజరైన రోగులు, సహాయకులకు అన్నదానం కూడా నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ సిబ్బంది, వైద్య సేవల సమన్వయకర్త కానుమోను శ్రీనివాస్, వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలసిద్ధార్థ అకాలమృతి టిడిపిపార్టీకు తీరనిలోటు



**వి.ఆర్.పురం పెన్.పవర్.మార్చి.22:**తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ అకాల మృతి పార్టీకి తీరని లోటు అంటూ రంపచోడవరం ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. వి.ఆర్.పురం మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ, సీనియర్ నాయకులు ముత్యాల రామారావు కుమారుడు సిద్ధార్థ శనివారం మృతి చెందడం జరిగింది.ఆదివారం ఎమ్మెల్యే శిరీషాదేవి ఆయన పార్థివ దేహంపై పుష్పమాల వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను,పార్టీ నాయకులను ఓదార్చుతూ ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం

- ఎమ్మెల్యే శిరీషాదేవి,టిడిపి పార్టీ కార్యకర్తలు

చేశారు.గతంలో మండల స్థాయిలో కోఆర్డినేటర్‌గా పనిచేసిన ఆయన సేవలు,పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను గుర్తించి బీసీ విభాగం అధ్యక్షుడిగా నియమించామని తెలిపారు.ఇలాంటి సమయంలో ఆయన అకాల మృతి కలచివేసిందని పేర్కొన్నారు.సిద్ధార్థ కుటుంబాన్ని పార్టీ పరంగా అన్నివిధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,చింతూరు మండల అధ్యక్షులు జమాల్ ఖాన్,మండల ఉపాధ్యక్షుడు చెలికాని ఉమా మహేశ్వరరావు,జి.రంజిత్,మాజీ మండల అధ్యక్షు డు ఆచంట శ్రీనివాసరావు,జిల్లా రైతు విభాగం నాయకులు ఇంటి భాస్కరరావు,రసూల్,బట్టు భాస్కరరావు,మడకం చిన్ని,టిడిపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# భూగర్భ జలాలు, బోర్లు, నీటి పథకాల పర్యవేక్షణకు చర్యలు

- వేసవికి గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకు ఏర్పాట్లు
- కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 22:**వేసవి దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు జిల్లా యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసినట్లు కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం తెలిపారు. క్షేత్రస్థాయి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మార్చి నెల నుంచే ఎండల తీవ్రత పెరుగుతున్నందున గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అధికారులు క్రాష్ ప్రోగ్రాం కింద మరమ్మతులకు గురైన బోర్లను బాగుచేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కొన్నిచోట్ల త్రాగునీటి పథకాల నిర్వహణలో లోపాలు, సమయానికి క్లోరినేషన్ చేయకపోవడం, బోర్లు కొళాయిల నుంచి నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలమట్టం తగ్గిపోవడం వల్ల కూడా సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజలు నేరుగా గ్రామీణ నీటి సరఫరా విభాగం మండల సహాయక ఇంజినీర్లకు సమాచారం అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. త్రాగునీటి నాణ్యత పరీక్షలు, పథకాల పర్యవేక్షణ, అవసరమైతే ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. పథకాలు, బోర్లు, నీటి ట్యాంకుల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

డివిజన్ పరిధిలో కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాలు ఉండగా, మొత్తం 220 గ్రామాల్లోని 158 గ్రామపంచాయతీలకు 838 బోర్ల ద్వారా రక్షిత మంచినీటి సరఫరా జరుగుతోంది. గోపాలపురం మండలంలో అత్యధికంగా చేతి పంపులు ఉన్నాయన్నారు.

త్రాగునీటి సమస్యల పరిష్కారానికి క్షేత్ర స్థాయిలో మండలాల వారీగా సహాయ ఇంజినీర్లను సంప్రదించాలని జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారి సూపరింటెండెంట్ ఇంజనీర్ బి వి గిరి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డివిజన్ స్థాయి అధికారులను 98660 82010, 91001 21117 నెంబర్లలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. త్రాగునీటి సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే పరిష్కార చర్యలు తీసుకుంటామని తెలిపారు.


కొవ్వూరు డివిజన్ పరిధిలో కొవ్వూరు వి. సతీష్ (94908 40434)చాగల్లు, తాళ్లపూడి కె. రాజాతిలక్ (81063 22217)
నిడదవోలు సాయిలీల (90308 83020)ఉండ్రాజవరం భవాని (94946 55885)
పెరవలి సాయికుమార్ (94911 10030)గోపాలపురం బంగారయ్య (94942 41325)దేవరపల్లి కుమారి (95538 72777)నల్లజర్ల పోశమ్మ (99898 11537), రాజమండ్రి డివిజన్ పరిధిలో
రాజానగరం వి. అవినాష్ (9000064088)
సీతానగరం ప్రకాష్ (6305995893) కోరుకొండ/గోకవరం రామకృష్ణ (7995879943)
రంగంపేట సూర్యనారాయణ (9100121179)బిక్కవోలు సాయికుమార్ (9111199526)
అనపర్తి జి. సతీష్ (9618617671)త్రాగునీటి సమస్యలు తలెత్తినప్పుడు ప్రజలు పై అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.



# టూ టౌన్ పరిధిలో నేరాలు తగ్గాయి

- ద్విచక్ర వాహన చోరీలు పెరిగాయి
- ద్విచక్ర వాహన దారులు వీల్ లాక్ వాడాలి
- రౌడీ షీటర్లకు, గంజా బ్యాచ్ లకు నిరంతరం కౌన్సిలింగ్
- రోడ్ కం రైల్వే బ్రిడ్జి వద్ద పెట్రోలింగ్
- టూ టౌన్ సిఐ శివ గణేష్ వెల్లడి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 22:** విజయవాడ, విశాఖపట్నం తర్వాత ప్రధాన రైల్వే మార్గంలో ఉన్న రాజమండ్రి నగర రైల్వే స్టేషన్ ప్రాంతం, విశాలమైన గోదావరి గట్టు పరివాహక ప్రాంతం, ఆత్మహత్యలకు అడ్రస్ గా మారిన రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి, గోదావరి జిల్లాల ప్రజలతో నిత్యం రద్దీగా ఉండే కోటిపల్లి బస్టాండు ఉన్న టూ టౌన్ పరిధిలో గత సంవత్సర కాలం గా స్థానిక పోలీసులు తీసుకుంటున్న నియంత్రణ చర్యలు, నిరంతర కౌన్సిలింగ్, పలు నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి చర్యలతో ఆసాంఘిక శక్తుల కార్యకలాపాలు, నేరాలు తగ్గు ముఖంపట్టాయని తెలుస్తోంది. జిల్లా ఎస్. పి. డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, సౌత్ జోన్ డీఎస్పీ భవ్య కిషోర్ పర్యవేక్షణ లో టు టౌన్ సీఐ శివ గణేష్ తన స్టేషన్ సిబ్బంది సహకారంతో టు టౌన్ పరిధిలోకి వచ్చే ఆసాంఘిక శక్తులకు, రౌడీ షీటర్లకు, గంజాయి బ్యాచ్ ల తో పాటు, వారి కుటుంబ సభ్యులకు నిరంతరం కౌన్సిలింగ్ ఇవ్వడమే కాకుండా, వారి కార్య కలపాల పై నిఘా కొనసాగించడం తో నేరాలు తగ్గుముఖం పట్టాయని టు టౌన్ సీఐ శివ గణేష్ తెలిపారు. గత ఏడాది మార్చి నెలలో బాధ్యతలు చేపట్టిన తర్వాత తన స్టేషన్ పరిధిలో రౌడీ యిజం, గంజాయి బ్యాచ్ ల ఆగడాలను, ఇతర నేరాలను సమర్ధ వంతంగా నిరోధించామన్నారు. అయితే రైల్వే స్టేషన్ , వీధుల్లో ద్వి చక్ర వాహన దొంగ తనాలు పెరిగాయన్నారు. స్టేషన్ పరిధిలో మంది 59 మంది రౌడీ షీటర్లు, 9 మంది గంజాయి బ్యాచ్(సప్లయర్లు) , ఉన్నారని వారి పై నిఘా తో పాటు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేస్తున్నామని,సేవించే వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో ని డి అడిక్షన్ సెంటర్ కు పంపిస్తున్నా మన్నారు. నెలకొక సారి ప్రధాన రైల్వే స్టేషన్ లో జి ఆర్ పి, ఆర్ పి సి, ఈగల్ టీం పోలీసులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. గోదావరి నదిలో పడి ఆత్మహత్య లకు పాల్పడే సంఘటనలు నివారించేందుకు రోడ్ కం రైలు బ్రిడ్జి వద్ద పెట్రోలింగ్ చేస్తున్నారని, ఈ సంవత్సరం లో 6 గురుని కాపాడమన్నారు. బ్రిడ్జి సైడ్ వాల్స్ ఎత్తు పెంచామని జిల్లా కలెక్టర్ కు లెటర్ రాశామన్నారు. బహిరంగ మధ్య సేవనం, ఇతర అసాంఘిక కార్యక్రమాల నియంత్రణకు పాడు బడిన, నిర్జన ప్రదేశాల్లో డ్రోన్ నిఘా పెడుతున్నామని, ఈ నిఘా లో భాగంగా ఇటీవల వి టి కాలేజీ వెనుక 5 గురు గంజాయి బ్యాచ్ ను అరెస్టు చేశామన్నారు. ద్వి చక్ర వాహనదారులు తప్పని సరిగా వీల్ లాక్ లు వేసుకోవాలని, అవగాహన కల్పిస్తున్నామన్నారు. దుకాణ దారులు సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.




## నేడు రంపచోడవరం ఐటీడీఏలో పీజీఆర్ఎస్ నిర్వహణ



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 22:** రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి ఈ నెల 23వ తేదీ సోమవారం పీజీఆర్ఎస్ (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోమవారం ఉదయం 10.30 గంటల నుండి స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. వివిధ రకాల సమస్యలపై దరఖాస్తులను ప్రజలు ఈ కార్యక్రమంలో సమర్పించుకోవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

## చిరుజల్లులతో పులకరించిన అడ్డతీగల...



**అడ్డతీగల, పెన్ పవర్, మార్చ్22:** ఆదివారంసాయంత్రంచిరుజల్లులతో అడ్డతీగల ప్రాంతం నిండిపోయింది. సుమారు 30 నిమిషాల పాటు కురిసిన ఈ చిరుజల్లులు, మధ్యలో వడగళ్ళు గ్రామ ప్రజలను పులకరించింది. ఈ ప్రాంతమంతా చల్లటి వాతావరణం నిండిపోయింది. చిన్నపిల్లలు వడగళ్ళు తీసుకోవడానికి పోటీపడ్డారు. ఒక మోస్తరుగా చిన్న చిన్న వర్షపు కాలువలు గ్రామంలో ప్రవహించాయి, అసలే వేసవి కాలం కావడంతో ఎండ తీవ్రత మొదలయ్యింది ,అయితే ఈ చిరుజల్లులతో వాతావరణం చల్లగా ఉంది. గ్రామంలో వేసవి వేడి తగ్గి చల్లటి వాతావరణం ఏర్పడింది. అయితే ఈ వడగళ్ల వాన వల్ల రాబోవు రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండవచ్చని కొందరు అంచనా వేస్తుండగా, ఏది ఏమైనా వాతావరణం చల్లబడింది అని గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేశారు.

## పామాయిల్ గెలలు కోయడంపై అవగాహన కార్యక్రమం...






**అడ్డతీగల,పెన్ పవర్,మార్చ్ 22:** అడ్డతీగల మండలం కిమ్మూరు గ్రామంలో హార్వెస్టర్స్ (పామ్ ఆయిల్ గెలలు కోసేవారు)కి పామాయిల్ గెలల కోసేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించడంపైఅవగాహన సదస్సు ను పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డీజీఎం ఏ.ఎస్. ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ తోటలలో గెలలు కోసేటప్పుడు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా గెలలు పక్వానికి వచ్చినప్పుడు మాత్రమే కోయాలని, దానివలన గెలలు అధిక బరువు వచ్చి రైతులకు అధిక ఆదాయాన్ని పొందగలుగుతారని తెలిపారు. ఆయిల్ ఫామ్ తోటలో గెలలు కోసేవారు ఇటువంటి కొన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అలాగే రైతులు కూడా గెలలు కోసేవారికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. అనంతరం పామాయిల్ తోటలో ఉన్న పక్వానికి వచ్చిన ఎటువంటి గెలలను ఎలా కోయాలో రైతుల సమక్షంలో హార్వెస్టర్స్ కితగుసూచనలుఅందించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హార్వెస్టర్స్ తో పాటు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సిబ్బంది ఎస్. రాంబాబు, బాపిరాజు, ఎస్.సతీష్ పి.కొండలరావు, కుమార్,దుర్గాప్రసాద్ మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## హర్ర్ ర్ ఫాంటసీ కామెడీ కథా చిత్రం రాకాస ఏప్రిల్ 3 న విడుదల

### చిత్రం ప్రమోషన్ లో భాగంగా హీరో, హీరోయిన్ లు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 22 :** పింక్ ఎలిఫెంట్ బ్యానర్ లో నిహారిక కొణదల నిర్మాణంలో హీరో సంగీత్ శోభన్ , హీరోయిన్ నయన సారిక కలిసి నటించిన రాకాస చిత్రం హర్ర ర్, ఫాంటసీ, కుటుంబ కథా చిత్రమని నిర్మాత నిహారిక కొణదల అన్నారు . రాకాస చిత్రం ప్రమోషన్ లో భాగంగా ఆదివారం హీరో , హీరోయిన్, నిర్మాత కొణిదల నిహారిక, గెటప్ శ్రీను చిత్ర బృందం రాజమండ్రి షెల్టాన్ హోటల్ లో ఆదివారం మీడియా సమావేశం లో మాట్లాడారు. ఈ సందర్భంగా నిహారిక మాట్లాడుతూ కమిటీ కుర్రాళ్ళు కంటే భిన్నంగా రాకాస సినిమా కథ ఉంటుందన్నారు. స్టోరీ, సంగీతం, దర్శకత్వం వహించిన మానస శర్మ దర్శకత్వంలో హిరో సంగీత్ శోభన్ , హీరోయిన్ నయన సారిక లు కష్టపడి నటించారన్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 3 వ తేదీన విడుదల అవుతుందని, సంగీతం, డాన్స్ లతో సినిమా ఉత్సాహంగా ఉంటుందన్నారు. ఈ సినిమా ను కుటుంబంతో కలిసి థియేటర్లలో చూడాలని కోరారు. సినిమా హీరో సంగీత్ శోభన్ మాట్లాడుతూ రాజమండ్రి దేవీ చౌక్ లో అమ్మవారిని దర్శించుకున్నామన్నారు. తన తండ్రి ది కోరుకొండ గ్రామమని తెలిపారు. రాకాస ఫాంటసీ,థ్రిల్లర్, కామెడీ సినిమా అన్నారు. నటీ నటులు అంతా కష్టపడి పని చేశామని, ప్రేక్షకులు ఆదరించాలన్నారు. హీరోయిన్ నయన సారిక మాట్లాడుతూ, హార్రర్, కామెడీ కలసిన రాకాస సినిమా తనకు మూడోవ ప్రాజెక్ట్ అని ఆదరించాలన్నారు. గెటప్ శ్రీను మాట్లాడుతూ, హీరో వెంట ఉండే పాత్ర పోషించానని, ఫాంటసీ, హర్ర ర్ కామెడీ , కుటుంబం కథా చిత్రం విజయం సాధిస్తుందన్నారు.

## కాన్సర్ తో పోరాడి మృతి చెందిన వైస్సార్సీపీ దళిత యువకుడు పాడే మోసిన కంటే తేజ..



**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 22:** కాన్సర్ తో పోరాడి మృతి చెందిన వైస్సార్సీపీ దళిత యువకుడు పాడే మోసిన కంటే తేజ ఆదివారం ఉదయం బూరుగుపూడి గ్రామ వైస్సార్సీపీ నాయకుడు తలారి రంపండు మృతికి జిల్లా వ్యవసాయ సలహా మండల సభ్యులు కంటే వినయ్ తేజ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దోపిడీ పాలనపై యుద్ధం చేద్దాం

### పార్టీ శ్రేణులకు జక్కంపూడి రాజా పిలుపు..





**సీతానగరం, పెన్ పవర్, మార్చి22 :** గడిచిన రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో రాజా నగరం నియోజకవర్గంలో కొనసాగుతున్న అవినీతి, దోపిడి , అరాచకాలపై పోరాటానికి సిద్ధం కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ జన విభాగం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీతానగరం మండలంలోని ఇనగంటివారిపేట,రఘుదేవపురం గ్రామ కమిటీ లు అనుబంధ కమిటీల ఏర్పాటుపై ఆదివారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశాల్లో ఆయన మాట్లాడారు. గ్రామానికి 114 మంది చొప్పున నియోజకవర్గంలో సుమారు పదివేల మందితో కమిటీలు ఏర్పాటు చేసు కోవడం ద్వారా ప్రతిష్టమైన క్యాడర్ తో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఎదిగింది అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలోనే ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయింద న్నారు. మూడు పార్టీలు ఏక మైన జనసేన పార్టీ ఆవి ర్భావ దినోత్సవానికి, ఆది వారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు గ్రామాల సమావేశానికి వచ్చిన దాంట్లో సగం మంది కూడా రాకపోవడమే అందుకు నిదర్శనం అన్నారు. 2019 ఎన్నికలకు ముందు రాజానగరం నియోజకవర్గంలో అనుస రించిన కమిటీల నిర్మాణ ప్రక్రియనే నేడు రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజక వర్గాల్లో అనుసరిస్తున్నార న్నారు. పార్టీ 29 అనుబంధ విభాగాలకు, గ్రామస్థాయి లో ఏర్పాటు చేసే 13 కమి టీల్లో ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం చేసే తప్పులను రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు రాజా పిలుపునిచ్చారు. 18-60 లోపు మహిళ లకు నెలకు 1500 ఇస్తా మని, నిరుద్యోగ యువ తకు నెలకు రూ. 3000 వేలు అంటూ హామీలు గుప్పించి గద్దెనెక్కిన కూట మి ప్రభుత్వం హామీలను విస్మరించిందన్నారు. 22 నెలల నుంచి నిరుద్యోగుల కు భృతి చెల్లించకుండా ప్రభుత్వం పబ్బం గడుపు తుందన్నారు. రైతులకు ఎరువులు కావాలంటే క్యూ లైన్ లో నిలబడి సమస్యలు సొమ్మ సిల్లి పడిపోయే పరిస్థితులు దాపురించే అన్నారు.

సూపర్ సిక్స్ అంటూ ఎన్నికల్లో ప్రచారం ఊదర కొట్టి ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ లు అమలు చేయక పోవడంపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత ప్రతిపక్షంగా మన అందరి పైన ఉందన్నారు.

దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా ఈ కమి టీల ద్వారా అత్యంత బల మైన క్యాడర్ ను వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పా టు చేసుకుందన్నారు. సోషల్ మీడియా వేదిక గా మరోపక్క ప్రభుత్వం చేస్తున్న కుతంత్రాలను ఎప్పటికప్పుడు ఎండగట్టా లని పార్టీ శ్రేణులకు సూచిం చారు. బాధ్యత కలిగిన ప్రతి పక్షంగా ప్రతి విభాగ కమిటీ తమ విభాగాలకు సంబం ధించిన అంశాలపై ప్రభు త్వాన్ని గొంతెత్తి నిలదీయా లని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఐదెంచె ల కమిటీల ఏర్పాటులో ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇచ్చామన్నారు. నెలాఖరులోపు పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామాల వారీగా, ప్రతి కమిటీ ఏర్పా టు పై రాజా వ్యక్తిగతంగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పిండి రాధాకృష్ణ, చల్లమల్ల సుజీరాజు, పెద్దపాటి డాక్టర్ బాబు, ఎంపీపీ గుర్రాల జోష్న, గంటా శీను, ఎంపీటీసీ కొమ్మిరి శెట్టి వెంకటేశ్వరరావు, తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# కోరుకొండలో ఘనంగా =ూా ఉగాది ఉత్సవం మరియు పథ సంచలన్..





**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 22:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్ ) ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు కోరుకొండలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ్ బలీరాం హెడ్గేవార్ జయంతి మరియు హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం జరిగింది.

ప్రధాన ఘట్టాలు:

పథ సంచలన్ (కవాతు): స్వయంసేవకులు తమ సాంప్రదాయ పూర్ణ గణవేషంలో (తెల్లటి చొక్కా, ఖాకీ ప్యాంటు) చేతిలో దండం ధరించి కోరుకొండ పురవీధుల గుండా కవాతు నిర్వహించారు. ఘోష్ (బ్యాండ్) దరువులకు అనుగుణంగా క్రమశిక్షణతో సాగిన ఈ కవాతును తిలకించేందుకు స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

పుష్ప వర్షం: గ్రామస్థులు తమ ఇళ్ల ముందు ముగ్గులు వేసి, పథ సంచలన్ సాగుతున్న సమయంలో స్వయంసేవకులపై పూలవర్షం కురిపించి ఘనస్వాగతం పలికారు.

బౌద్ధిక్ (ప్రసంగం): కవాతు అనంతరం జరిగిన సభలో సంఘ్ ప్రముఖులు ప్రసంగించారు. భారతీయ సంస్కృతిలో ఉగాది విశిష్టతను, డాక్టర్ హెడ్గేవార్ ఆశయాలను వివరించారు. ప్రతి హిందువు దేశం పట్ల బాధ్యత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.

ఉగాది శుభాకాంక్షలు: కార్యక్రమం చివరలో స్వయంసేవకులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

వార్త సారాంశం:

ఈ ఉత్సవం ద్వారా హిందూ ధర్మంపై అవగాహన కల్పించడంతో పాటు, యువతలో దేశభక్తిని మరియు క్రమశిక్షణను పెంపొందించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ రవి శర్మ, గురువర్యులు రంగరాజు బట్టర్ స్వామి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి, మండల అధ్యక్షులు అడపా సుధీర్, వినకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, కర్రీ గణేష్, తగరంపూడి గణపతి, తనకాల శ్రీనివాస్ కోరుకొండ మరియు పరిసర గ్రామాలకు చెందిన వందలాది మంది స్వయంసేవకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ టి యు వనితా వికాసం 2026 వేడుకలు.





**గోకవరం పెన్ పవర్ మార్చి 22:--**రాజమహేంద్రవరం వేదిక గా తూర్పుగోదావరి జిల్లా రాష్ట్రపాధ్యాయ సంఘం ప్రతిష్టాత్మకం గా నిర్వహించిన మహిళా కార్యక్రమం వనితా వికాసం 2026 విజయవంతం అయ్యిందని గోకవరం మండల శాఖ ఎస్ టి యుప్రధాన కార్యదర్శి కె నాగేంద్ర బాబు గోకవరంలోని మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్య లో మహిళ లు హాజరయ్యి ఆట పాటలతో ఆహ్లాదం గా గడపడమే కాకవిద్యారంగం లో ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లు ఎస్ టి యు మహిళా కార్యకర్తలు గా ఎదుర్కోవలసిన విధానాలు చర్చించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సాయి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా విచ్చేయగా గోకవరం మండలం నుండి ఆర్ కృష్ణ వేణి,ఎమ్ వెంకటలక్ష్మి లతో పాటు మండల నాయకులు కె రామచంద్రుడు హజరై శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎమ్ లక్ష్మణ రావు, ప్రధాన కార్యదర్శి జె డేనియల్ బాబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వీసీ జాకబ్, జె డి సునీత,సుజాత,శాంతి, శైలజ, జ్యోతి, పద్మ, మణి దీపిక, కల్పన తదితరులు హాజరైనారని గోకవరం మండల ఎస్ టి యు ప్రధాన కార్యదర్శి కె నాగేంద్ర బాబు తెలిపారు.

# మునగాల కుర్మాన్ చెరువు పూడికతీతపై రైతుల గళం: "మా జీవితాలతో ఆడుకోవద్దు"





**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 22:**మునగాల కుర్మాన్ చెరువు పూడికతీత విషయంలో ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని, రైతుల ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యం కావద్దని స్థానిక రైతాంగం డిమాండ్ చేస్తోంది. సుమారు 255 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ చెరువు, ఈ ప్రాంత సాగునీటి అవసరాలకు ప్రధాన వనరు.

గత ప్రభుత్వం అరకొర పనులే కారణమా?

గత ప్రభుత్వ హయాంలో 255 ఎకరాలకు గాను కేవలం 94 ఎకరాల్లో మాత్రమే పూడిక తీశారని, ఆ మేరకు నీరు నిలవడం వల్ల ఒక పంటను మాత్రమే పండించుకోగలిగామని రైతులు తెలిపారు. మిగిలిన విస్తీర్ణంలో పూడిక తీయకపోవడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గి, రెండో పంటకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యేకు విన్నపం:

స్థానిక శాసనసభ్యులను ఉద్దేశించి రైతులు మాట్లాడుతూ, "ఎవరో కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం చెప్పే మాటలు విని రైతుల నోట్లో మట్టి కొట్టవద్దు" అని కోరారు. పూడికతీత పనులను అడ్డుకోవాలని చూసే వారి మాటలు పట్టించుకోకుండా, చెరువును పూర్తిగా అభివృద్ధి చేయాలని ప్రార్థించారు.


రైతుల ప్రధాన డిమాండ్లు:

చెరువులోని మిగిలిన 161 ఎకరాల్లో తక్షణమే పూడికతీత పనులు చేపట్టాలి.

నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి రెండు పంటలకు సాగునీరు అందేలా చూడాలి.

రాజకీయ కారణాలతో అభివృద్ధి పనులను నిలిపివేయవద్దు.

"నీరు ఉంటేనే మా బతుకులు బాగుంటాయి. సాగునీరు అందక పంటలు ఎండిపోతుంటే మా ఆవేదనను ఎవరు పట్టించుకుంటారు?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం మరియు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.



# భర్తతో కాపురం చేయకుండా అడ్డుకుంటున్న అత్తపై చర్యలు తీసుకోవాలి



- కుటుంబ వివాదాన్ని రాజకీయం చేస్తున్న వైసిపి వైసిపి నేతలు
- మీడియా సమావేశంలో మేనమామలతో కలిసి భార్య విజ్ఞప్తి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 22:**అన్యోన్యంగా జరుగుతున్న తమ కాపురాన్ని విచ్ఛిన్నం చేసే లాగా భర్తతో కాపురం చేయకుండా తన అత్త, అడ్డుకుంటున్నారని తనకు కూటమి ప్రభుత్వ పెద్దలు మహి మహిళా,కమిషన్ న్యాయం చేయాలని బాధిత మహిళ వై శ్రీదేవి చేశారు. ఆమె తన మేనమామలు పైలా సూరిబాబు, పైలా రామకృష్ణ లతో కలిసి ఆదివారం స్థానిక ఆనం రోటరీ హాల్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. శ్రీదేవి మాట్లాడుతూ, 2022లో తనకు ఎక్సైజ్ ఎస్ఐ ఎంద్రపు గౌరీ శంకర్ పెళ్లి జరిగిందని పెళ్లి సందర్భంగా రూ, 40 లక్షలు నగదు, బంగారం కట్నం కానుకలు గా ఇచ్చానని తెలిపారు. సంవత్సరం వరకు కాపురం సజావుగానే సాగిందని, తమ అత్తకు జాన్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉండడంతో ఆ సంగతి తనకు తెలిసిందని, తనను భర్త నుంచి విడగొట్టే విధంగా వేధింపులను, చంపేస్తానని బెదిరింపులకు గురి చేస్తూ భర్త ఇంటి నుండి పంపించి వేసారని కన్నీళ్లు పర్యంతమైంది. తన అత్త చంద్రకళ, జాను ఇద్దరు కలిసి ఎక్సైజ్ శాఖలో పనిచేసే ఎస్ఐ రమాదేవితో తన భర్తకు అక్రమ సంబంధం కలిపి వారికి మరో పెళ్లి చేయాలని తనకు విడాకులు నోటీస్ పంపించారని వాపోయింది. తమ భార్య భర్తల వివాదాన్ని తమ కుల నాయకులు మాజీ ఎమ్మెల్సీ ఆది రెడ్డి అప్పారావు దృష్టికి తీసుకువచ్చామని, రెండు మూడు సార్లు ఇరు వర్గాల పెద్దలతో సమావేశాలు జరిగాయని చర్చలు జరిగాయని తెలిపారు. తనపై జాన్, చంద్రకళ ఇద్దరూ చేస్తున్న వేధింపులు, హత్య యత్నాలు, బెదిరింపులపై నమోదు చేశామని, పోలీసులు పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. ఆదిరెడ్డి అప్పారావు తమ భార్య భర్తలు కలిపే విధంగా తనఅత్త మాట్లాడే ప్రయత్నాలను వైసిపి నాయకులు రాజకీయం చేయడం తగదని, మహిళా జీవితాలతో ఆట్లాడుకోవడం సరికాదన్నారు. శ్రీదేవి మేనమామ రామకృష్ణ మాట్లాడుతూ, శ్రీదేవి కాపురాన్ని సరిదిద్దడానికి చాలా ప్రయత్నాలు చేశామని, అయితే ఆమె అత్త చంద్రకళ, జాన్ అనే వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మీ అమ్మాయితో కొడుకు కాపురం చేసేది లేదని, మరో మహిళ ఎస్సై రమాదేవితో మరో పెళ్లి చేస్తామని, ఎస్సీ ఎస్టీ కేసు పెట్టి జైలుకు పంపిస్తామని భయపెడు తున్నారన్నారు. బాధిత మహిళకు న్యాయం చేయకుండా వైసిపి నాయకులు నీచ రాజకీయాలకు దిగడం దారుణం అన్నారు. ఈ సమస్య పై న్యాయం కోరుతూ రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి , ప్రజా ప్రతినిధులకు ఎక్సైజ్ ,పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు, మహిళా కమిషన్ ల దృష్టికి తీసుకెళ్తామన్నారు .

# వైస్సార్ సిపి నాయకుడు బత్తిన రామస్వామిని పరామర్శించిన జ్యోతుల రామస్వామి.







**గోకవరం పెన్ పవర్ మార్చి 22:--** రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యుడు కీర్తిశేషులు బత్తిన వీరాస్వామి గారి కుమారుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తిన రామస్వామి ఇటీవల అనారోగ్యానికి గురవడంతో జగ్గంపేట మాజీ శాసనసభ్యులు వైయస్సార్ సీపీ స్టీరింగ్ కమిటీ సభ్యులు జ్యోతుల చంటిబాబు తండ్రిగారైన జ్యోతుల రామస్వామి గోకవరం మండలం రంపఎర్రంపాలెం లోని బత్తిన రామస్వామి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి ధైర్యం చెప్పారు ఈయన వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ తొట్ట సత్యనారాయణ, తాజా ఉపసర్పంచ్ దాకారపు ధర్మ రాజు, హై స్కూల్ తల్లిదండ్రుల కమిటీ మాజీ చైర్మన్ కుం గోకవరం మండలవ్యవసాయ సలహా కమిటీ మాజీ డైరెక్టర్ కసిరెడ్డి సతీష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ సత్తిబాబు, బత్తిన ప్రశాంత్ కుమార్, అల్లాడి ఇమ్మానుయేల్, ఈతకొట్టు సురేష్, నరుకుల వెంకటేశ్వరరావు, ముత్త రాజబాబు, డాక్టర్ సత్యనారాయణ, చిట్టిబాబు తదితరులు బత్తిన రామస్వామి ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

# జంబుపట్నం టీడీపీ బాధ్యతల్లో ఉల్లి సత్యనారాయణ,నాగ రాంబాబు

**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 22:**జంబుపట్నం గ్రామ తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గాన్ని పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణా చౌదరి ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం గ్రామ కమిటీ వివరాలను వెల్లడించారు. జంబుపట్నం

గ్రామ పార్టీ అధ్యక్షులుగా (ప్రెసిడెంట్) ఉల్లి సత్యనారాయణ, అగ్రికల్చర్ రైతు విభాగం జనరల్ సెక్రెటరీగా నాగ రాంబాబులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ఉల్లి సత్యనారాయణ మరియు నాగ రాంబాబులు బొడ్డు వెంకటరమణా చౌదరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని, అందరినీ కలుపుకొని తెలుగుదేశం పార్టీ విజయానికి శ్రమిస్తామని" ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.





